క్లుప్తంగా

నేడు వివేక్ స్మారకోపన్యాసం

సూర్యాపేట : తొమ్మిదేళ్ల క్రితం ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన సూర్యాపేట విద్యార్థి వివేక్ తొమ్మిదవ స్మారకోపన్యాసం ఆదివారం సూర్యాపేటలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు, మిత్రులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్, సీఎస్ఆర్ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం కలెక్టరేట్ రోడ్డులోని ట్రిపుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామికవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి



ప్రకృతి వ్యవసాయదారులను సన్మానిస్తున్న సిరి ఫౌండేషన్ సభ్యులు, రైతులు

నడిగూడెం : నారాయణపురంలో ప్రకృతి వ్యవసాయదారుడు నాగిరెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శనివారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని గోపూజ చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయదారులు నాగిరెడ్డి వెంకటరెడ్డి, కన్నెబోయిన రామారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగిరెడ్డి లింగారెడ్డి, నాగిరెడ్డి వీరారెడ్డి, వెంకటరెడ్డి, పెద వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, గుర్వారెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.

పార్టీ నాయకులకు అండగా బీఆర్ఎస్



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

అర్వపల్లి : బీఆర్ఎస్ శ్రేణులకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి జానయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందారు. మృతుడు పార్టీ క్రియాశీలక సభ్యుడు కావడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును శనివారం మృతుడి భార్య సుజాతకు తిరుమలగిరిలోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రాచకొండ సురేష్, పందిరి యుగంధర్, గోసుల విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకురాలి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల రాంబాబు తల్లి పాపమ్మ శనివారం గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆమె మృతదేహానికి డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, పెసర సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, అమీనుద్దీన్, భాస్కర్‌రెడ్డి, వెంకన్న, లక్ష్మీకాంతరెడ్డి, ఉపేందర్, శ్రీనివాస్, ఖాజ, అనిల్, సందీప్, రవి, సత్యం, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం



కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్

ఆత్మకూర్(ఎస్) : ట్రాక్టర్ అదుపు తప్పి ఢీ కొనడంతో విద్యుత్ స్తంభం విరిగింది. ఈ ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఆత్మకూరు ఎక్స్ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్తున్న ట్రాక్టర్ దుబ్బగూడెంలోని భీమునికుంట సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. దీంతో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగింది. విరిగిన విద్యుత్ స్తంభం రోడ్డుపై పడకుండా ట్రాక్టర్ సపోర్టుతో ఆగడంతో ప్రమాదం తప్పినట్లయింది. ఒకవేళ విరిగిన స్తంభం రోడ్డుపై పడితే.. ఆ సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్నందున భారీ ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత విరిగిన స్తంభం స్థానంలో నూతన స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను కొనసాగించారు.

ఆదమరిస్తే.. ఆపద పొంచినట్లే



జల్మాలకుంట తండా రహదారి వెంట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



చినగారకుంట తండాలోని ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తున్న గేదెలు

- గ్రామాల్లో రహదారుల వెంబడి ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గాజులమల్కాపురం, జల్మాలకుంట, పెదగారకుంట, చినగారకుంట తండా, అనంతారం, పొట్లపహాడ్ తదితర గ్రామాల రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. చుట్టూ కంచెలు లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ట్రాన్స్‌ఫార్మర్లను చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయా గ్రామాల్లో రైతులు తమ పశువులను మేత కోసం వదిలిన క్రమంలో మూగజీవాలు ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని పశువుల యజమానులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కంచెలు లేకపోవడంతో ఇబ్బందులు

రహదారి వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయలేదు. దీంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి కంచెలు ఏర్పాటు చేయించాలి.

– వెంకన్న నాయక్, పెదగారకుంట తండా

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం

మండల వ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలను బిగించేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

– రమేష్, విద్యుత్ ఏఈ

నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భానుపురి : శ్రీచైతన్య యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులను నడిపిస్తోందని, వాటిని వెంటనే సీజ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. శనివారం జిల్లా రవాణాశాఖ అధికారి జయప్రకాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను ఇష్టానుసారంగా బస్సుల్లో ఎక్కిస్తున్నారని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, వెంటనే శ్రీచైతన్యతోపాటు నిబంధనలు పాటించని ఇతర పాఠశాలల స్కూల్ బస్సులను కూడా సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

అమృతారెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలి



భానుపురి : సూర్యాపేటలో అమృతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..

భానుపురి : పీడిత, తాడిత ప్రజల పక్షాన ఉంటూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గడ్డం అమృతారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. గడ్డం అమృతారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడారు. ఇస్తాళపురంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతున్న గడ్డం అమృతారెడ్డిని కాంగ్రెస్ పార్టీ గుండాలు కిరాతకంగా హత్య చేశారని అన్నారు. స్మారకంగా నిర్మించిన స్థూపాన్ని బాంబులతో పేల్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న, బండి రవి, అశోక్‌రెడ్డి, లింగయ్య, రాజేష్, రమేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నాగారం : పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు గడ్డం అమృతారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. అమృతారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా శనివారం డి.కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, పెరమళ్ల సత్తయ్య, కళింగారెడ్డి, బాషబోయిన లింగయ్య, ఎస్‌డి.సమ్మద్, సంపేట రాకేష్, సురేష్, రమేష్, లింగాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకుడు గడ్డం అమృతారెడ్డి 30వ వర్ధంతిని శనివారం జాజిరెడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అమృతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఎస్‌డీఎల్‌సీ నాయకులు పోలెబోయిన పెదలింగయ్య, వడకాల బయ్యన్న, మధుకర్, గోపయ్య, తదితరులు ఉన్నారు.

హరితహారం ఏర్పాట్ల పరిశీలన



అర్వపల్లి : అడివెంలలో కాలువ వెంట గుంతలు తీసే పనులను పరిశీలిస్తున్న ఏపీఓ, ఈసీ



ఆత్మకూర్ (ఎస్) : నర్సరీలో పెంచిన మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

అర్వపల్లి : తెలంగాణకు హరితహారంలో భాగంగా మండల పరిధిలోని అడివెంల గ్రామంలో మొక్కలు నాటడానికి జరుగుతున్న గుంతలు తీసే పనులను శనివారం ఉపాధిహామీ పథకం ఏపీఓ సీహెచ్. ఉపేందర్, ఈసీ నగేష్ పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రోడ్లు, ఎస్సారెస్పీ కాలువల వెంట హరితహారం మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సీహెచ్. గంగ, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ ఎండీ హసీం కోరారు. శనివారం మండల కేంద్రంలోని వన నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ విడత హరితహారంలో ఆత్మకూరు మండలంలో 2.60 లక్షల మొక్కలను నాటాలని జిల్లా అధికారులు లక్ష్యంగా నిర్ణయించారని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా పడగానే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి హోమం

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠమాస పౌర్ణమి సందర్భంగా శనివారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమాన్ కిరణ్ కుమారచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం క్రిష్ణకుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

రేవంత్, ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

మునగాల : రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కాంగ్రెస్ మండల నాయకుడు కాలే సామియేలు అన్నారు. శనివారం బరాఖత్‌గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం చంద్రారెడ్డి, రెణబోతు రామిరెడ్డి, రెణబోతు వీరారెడ్డి, కుందూరు పిచ్చిరెడ్డి, దొంతిరెడ్డి మోహన్‌రెడ్డి, దొంతిరెడ్డి రామనర్సిరెడ్డి, నర్సిరెడ్డి, చేగొండి శ్రీనివాస్, అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, మాదాసు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా



మద్దిరాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

మద్దిరాల : ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మలికంటి ఉపేందర్ అన్నారు. శనివారం ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఉన్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పలు డిమాండ్లతో ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రామనర్సయ్య, ఓబీసీ జిల్లా కమిటీ సభ్యులు మాదాసు యాదగిరి, బర్పటి శ్రీను, మాతంగి ఉప్పలయ్య, ఉపేందర్, కిరణ్, రాములు, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన ఐరుగు వెంకటేష్ ఇటీవల నీటి గుంతలో పడి మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు శనివారం రూ. 19వేల ఆర్థికసాయం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామానికి ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 32కేవీ టవర్ లైన్ నిర్మాణంలో భాగంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని కోరారు.

గుంతలు తవ్వారు.. మరమ్మతులు మరిచారు

- మిషన్ భగీరథ పైప్‌లైన్ల కోసం సీసీ రోడ్లపై గుంతలు
- ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం



జాజిరెడ్డిగూడెం ట్యాంక్‌బజారులో పైప్‌లైన్లు వేయడానికి తవ్విన సీసీ రోడ్డు



ముదిరాజ్‌కాలనీలో..

అర్వపల్లి : మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేయడం కోసం వీధుల్లో పలుచోట్ల గుంతలు తవ్వి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని చాలా వీధుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అప్పట్లో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నీటిని అందించడం కోసం హడావుడిగా తవ్వకాలు జరిపారు. గ్రామంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లను తవ్వి పైప్‌లైన్లు వేశారు. అయితే పైప్‌లైన్ల పనులు పూర్తయ్యాక కొన్ని వీధుల్లో తాత్కాలికంగా ఏదో కొద్ది పాటి సిమెంట్ వేసి పూడ్చగా మరికొన్ని వీధుల్లో గుంతలు పూడ్చకుండానే వదిలేశారు. పైప్‌లైన్ల కోసం కాంట్రాక్టర్ అడ్డదిడ్డంగా తవ్వకాలు జరిపించడంతో పలు చోట్ల సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయి. జాజిరెడ్డిగూడెంలోని ట్యాంక్‌బజార్, ముదిరాజ్ కాలనీ, తుంగగూడెం రోడ్‌తో పాటు మరికొన్ని వీధుల్లో గుంతలను ఇంతవరకు పూడ్చలేదు. ఈ దారులలోని గుంతల వద్ద ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్లపై తవ్విన గుంతలను పూడ్చించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బంది



మిషన్ భగీరథ పైప్ లైన్లు వేయడం కోసం గ్రామంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లను తవ్వారు. అయితే ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు గుంతలను పూడ్చడం లేదు. ట్యాంకు బజారులో కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదు.

– దాసరి సోమయ్య, ట్యాంక్ బజార్, జాజిరెడ్డిగూడెం

గుంతలను పూడ్చిస్తాం



మిషన్ భగీరథ ఇంటింటి సర్వే జరుగుతోంది. సర్వేలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. గతంలో పైప్‌లైన్ల కోసం సీసీ రోడ్లు తవ్వి పనులు చేపట్టారు. అయితే కాంట్రాక్టర్‌కు బిల్లులు రాక కొన్ని చోట్ల గుంతల పూడ్చివేత పనులు ఆగాయి. త్వరలో గుంతలను పూడ్చించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

అనంతగిరి : ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి అనిత అన్నారు. శనివారం అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో పతంజలి ఫుడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ సంస్థ మేనేజర్ వెంకట్, ఎం.నరేష్, జెడ్పీటీసీ కోఠం ఉమ, ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి రామకోటయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి అనిత

28న మహా సుదర్శన యాగం

కోదాదరూరల్ : కోదాడ మండల పరిధి కూడిపూడి గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ లక్ష్మీనరసింహ వానర మారుతీ స్వయంభు దివ్యక్షేత్రంలో ఈ నెల 28న మహా సుదర్శన నారసింహ యాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కందికొండ సాయిబాబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులుచే ఈ యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తుందని అన్నారు. త్వరలోనే తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటవుతుందని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు కేటాయించామని, అన్ని వార్డులలో బీటీ రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, లింగయ్య ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, ప్రేమ్‌ప్రసాద్, నాతి వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం శిక్షణ తరగతులు విజయవంతం

పెన్‌పహాడ్ : జూన్ 19, 20 తేదీల్లో పెన్‌పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరయ్యారని తెలి పారు. భారత సమాజ పరిణామం, మతోన్మాదం, పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశాలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, బండారు రవికుమార్, పి. సోమయ్య, ఎస్. వీరయ్యలు మాట్లాడారని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తరగతులకు హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, గుంజా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ కమిటీ సభ్యులు

నూతనకల్ : వానాకాలం సీజన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. వానాకాలం సీజన్‌కు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సకాలంలో అందించాలని అన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరారు. సన్న వరి ధాన్యానికి మాత్రమే బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదని, అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వడంతో పాటు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయబ్ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, బత్తుల మల్లయ్య, జటంగి వీరమల్లు, గడ్డం పాపయ్య, దేవేందర్, సైదులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



గాజులమల్కాపురంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీరాములు తల్లి బెల్లంకొండ సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం మృతురాలి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం అమృతారెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, వల్దాసు దేవేందర్, షేక్ ఫరూక్, తండు శ్రీనివాస్‌గౌడ్, ధర్మా నాయక్, బండి చెన్నరామకృష్ణారెడ్డి, బిజిగ గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న చైర్‌పర్సన్, హెచ్‌ఎం

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందుతోందని అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ మేకల సునీతారాంబాబు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం 300 మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సీహెచ్. నర్సయ్య, సంధ్యారాణి, మధుకర్, విమల, పురుషోత్తం, గోపాల్, శ్రీరాములు, శ్రీధర్, గురుప్రసాద్, ఎల్.రవి, పుష్పావతి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.